మతశాఖల డొల్లతనాన్ని ఎత్తిచూపిన మేధావులూ ఈ నేలపై వెలసారు. వేమన, పోతులూరి వీరబ్రహ్మం లే కాదు, విదేశీ విద్యా వైజ్ఞానిక జ్ఞాన నేత్రాలతో సత్యాన్ని అన్వేషించిన కందుకూరి, గురజాడ, త్రిపురనేని, గోరా లాంటి కవి పండితులు సైతం, ప్రగతి నిరోధక సంప్రదాయ భావశృంఖలాలను బదాబదలు చేయటానికి తెగించారు. మతాలన్నీ మాసిపోతాయని, జ్ఞానమొక్కటే నిలిచి వెలుగుతుందని ఆకాంక్షించారు. ఆ ఆకాంక్షను నిజంచేస్తూ 20 వ శతాబ్ది మలిభాగంలో తెలుగు నేలపై నాస్తిక, హేతువాద, మానవవాద ఉద్యమాలు ఉవ్వెత్తున ఎగిసి పడ్డాయి. 'చార్వాక' లాంటి పత్రికలు వేలాది యువతీ యువకుల్ని తట్టిలేపాయి. భావ విప్లవం అలలుఅలలుగా ఎగిసి గ్రామాలకుసైతం పాకింది. అదంతా యిప్పుడేమయింది? "పసిడిరెక్కలు విసిరి కాలం పారిపోయిన జాడలేవి?" అని శ్రీశ్రీలాగా మనమూ ఇప్పుడు ప్రశ్నించుకొంటే నిర్వేదమే జవాబవుతుంది.

వైజ్ఞానిక భావప్రచారం మందగించింది గనుకనే, ఇపుడు మతతత్వం మళ్లీ బుసలుగొడుతూ పైకిలేస్తోంది. భావప్రకటనా స్వేచ్ఛను కర్కశంగా కాటేస్తోంది. దురాచారాలను, మూఢవిశ్వాసాలను వేయిపడగలతో విరజిమ్ముతోంది. గతించిన కుహనాశాస్త్రాలను పునరుజ్జీవింప చేస్తోంది. సాంఘికంగా, అగ్రకులాధిపత్యానికి వత్తాసుపలుకుతూ, నిమ్నకులాల అణచివేతకు, పథకాలు రచిస్తోంది. ఇటువంటి మతఛాందసత్వ పునరుజ్జీవన సమయంలో భావ విప్లవోద్యమం బలపడి సరైన కార్యాచరణకు పూనుకోవలసి వుంది. అందుక్కావలసిన సైద్ధాంతిక ఆచరణాత్మక అంశాలను తెలుసుకోవటానికి ఈ మహాసభలు తోడ్పడతాయి. ఈ సభలలో పలువురు మేధావులు, విద్యాధికులు, ప్రజాఉద్యమకారులు పాల్గొంటున్నారు. ఎంతో విలువైన సమాచారమందించి, చర్చించబోతున్నారు. సమాజహితాన్ని, ప్రగతినికోరే వారంతా తమ తమ కుటుంబసభ్యులతో సహా పాల్గొంటే ప్రయోజనముంటుంది. ముఖ్యంగా నేటి యువతరానికి ఈ మహాసభలందించే మానవవాద చైతన్యం ఎంతో ప్రయోజనకారి. ఇప్పటికే మనమధ్య అసహజంగా చోటుచేసుకున్న వినియోగదారీ మనస్తత్వం, మిధ్యావిలువలు, తీరికలేని జీవనవిధానంతో మాయమవుతున్న మనిషితనాన్ని నిలుపుకోవటం కోసమైనా ఈ సభల్లో పాల్గొందాం, రండి.

–నిర్వహణ కమిటీ

## 24-10-2015 కార్యక్రమం

### ఉదయం 10.30 గం॥లకు ప్రారంభ సభ

**ఆహ్వానం** : **డి. హనుమంతరావు,** మా.వి.వే.

**సభాధ్యక్షత** : **యం.యస్.యన్. మూర్తి** అధ్యక్షులు, మా.వి.వే.

**ముఖ్యఅతిథి** : **గౌ॥ మండలి బుద్ధ ప్రసాద్,** ఉపసభాపతి, శాసనసభ, ఆం.ప్ర.

**ప్రధానసందేశం** : **డా॥ జయప్రకాశ్ నారాయణ్,** వ్యవస్థాపకులు, లోక్‌సత్తా

**డా॥ జి. సమరం,** నాస్తికకేంద్రం, విజయవాడ.

**గురజాల రాధారాణి,** న్యాయమూర్తి, హైదరాబాద్.

**సందేశం** : **జంపా క్రిష్ణకిశోర్,** ప్రధానకార్యదర్శి, జ.వి.వే., ఆం.ప్ర.

**సి.యల్.యన్,గాంధి,** అధ్యక్షులు, కులనిర్మూలన సంఘం.

**మోతుకూరి వెంకటేశ్వరరావు,**

ప్ర.కార్యదర్శి, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్.

**మేడూరి సత్యనారాయణ,** ప్ర.కార్యదర్శి, ఆం.ప్ర. హేతువాద సంఘం.

**నార్నె వెంకటసుబ్బయ్య,** అధ్యక్షులు, ఆం.ప్ర. హేతువాద సంఘం

**కె. అయ్యన్న,** అధ్యక్షులు, నాస్తిక సమాజం.

**తిరుపతిరెడ్డి,** నేతీజీ విద్యాసంస్థలు, విజయవాడ.

**"మానవ వికాస వేదిక ప్రణాళిక" ఆవిష్కరణ**

**వందన సమర్పణ** : **పి. సత్తయ్య** ఉపాధ్యక్షులు, మా.వి.వే.

### మధ్యాహ్నం 2.30 గం॥ల నుండి సా॥ 6.00 గం॥ల వరకు

**ఆహ్వానం** : **యన్. బి. మూర్తి,** జిల్లా అధ్యక్షులు, మా.వి.వే, విశాఖపట్నం.

**సభానిర్వహణ** : **ఎన్. స్వరాజ్యలక్ష్మి,** సహాయకార్యదర్శి, మా.వి.వే.

**1. అంశం** : **మానవీయ విలువలు - ఆధునిక జీవనం**

**వక్త** : **పుట్టా సురేంద్రబాబు,** సత్యాన్వేషణ మండలి.

**2. అంశం** : **మూఢ విశ్వాసాలు - శాస్త్రీయ దృష్టి**

**వక్త** : **ముత్తేవి రవీంద్రనాథ్,** హేతువాద రచయిత.

**3. అంశం** : **పర్యావరణ, జీవావరణ పరిరక్షణ - జరగాల్సిన కృషి**

**వక్త** : **బొర్రాగోవర్ధన్,** సైన్స్ / బౌద్ధరచయిత.

**వందన సమర్పణ** : **టి. లక్ష్మయ్య,** మా.వి.వే., తూర్పు గోదావరి

### సాయంత్రం 6.00 గం॥ల నుండి 8.00 గం॥ల వరకు

**సాంస్కృతిక ప్రదర్శనలు** : 1. ఎన్. విక్రమ్, గౌతమ్, బి.బి.షాల మేజిక్ ప్రదర్శనలు.

2. మానవ వికాస కళా మండలి చైతన్య గీతాలు.

**నిర్వహణ** : ఎస్. వెంకటస్వామి, దాసరిరామస్వామి బృందం.

## 25-10-2015 కార్యక్రమం

### ఉదయం 9.00 గం॥ల నుండి 11.00 గం॥ల వరకు

**ఆహ్వానం** : **బి.బి.షా,** హ్యూమనిస్ట్ యూత్.

**సభానిర్వహణ** : **కె.వి.ఆర్,** ప్రధాన కార్యదర్శి, మా.వి.వే.

**4. అంశం** : **కార్యకర్తల/మిత్రుల, ఉద్యమ అనుభవాలు/నివేదికలు**

**వక్తలు** : **సి.హెచ్. ఉమామహేశ్వరరావు** (శ్రీకాకుళం), **యస్.పి. కృష్ణప్రసాద్** (విజయనగరం). **పి.రాము** (విశాఖపట్నం), **టి. లక్ష్మయ్య** ( తూ.గో), **వి. రామతిలక్.** (ప.గో), **జి. అహల్యాదేవి** (కృష్ణా), **ఊట్ల వీరయ్య** (గుంటూరు) **యస్. వెంకటేశ్వర్లు** (ప్రకాశం), **రాచపాలెం రఘు** (నెల్లూరు) **టి. శంకరరావు** (చిత్తూరు), **బి.వి. రాధాకృష్ణమూర్తి** (అనంతపురం), **నెమలి చంద్రశేఖర్** (కర్నూలు), **ఎ. చంద్రశేఖర రావు** (కడప).

**వందన సమర్పణ** : **యం.యన్. గుప్తా,** మా.వి.వే.